# ఆంధ్రపత్రిక

## గుంటూరు - బాపట్ల

గురువారం 16 జనవరి 2025 పేజీలు : 8


# సంక్షోభంలో మిర్చి రైతు



### భారీగా ధరలు పతనం ఎకరాకు గరిష్టంగా రూ.లక్షన్నర వరకు నష్టం

**చిలకలూరిపేట రూరల్ జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో మిర్చి రైతులు సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. గత ఏడాది కాలంగా ధరల తగ్గుదలతో మిర్చి సాగు గిట్టుబాటు కాక రైతులు అల్లాడుతున్నారు. పెట్టుబడి పెరగడం, ఆదాయం తగ్గడంతో ఎకరా ఒక్కంటికీ లక్షన్నర రూపాయల వరకూ రైతులు నష్టపోతున్నారు. 2019-20, 2020-21లో సగటు ధర రూ.12 వేలు లభించింది. 2021-22లో రూ.13 వేలు, 2022-23లో రూ.20,500., 2023-24లో రూ.20 వేలు వచ్చాయి. 2024-25లో ఈ ధర రూ.13 వేలకు పతనమైంది. గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు గరిష్ట సగటు ధర రూ.13 వేలు దాటలేదు. కరోనా సమయంలో కొంత ఇబ్బంది ఎదురైనా ఆ తర్వాత రెండేళ్లు పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. అయితే, 2024, 2025లో ధరల పతనం కొనసాగుతోంది. 2022, 2023 సంవత్సరాల్లో మార్కెట్‌లో ధరలు బాగా ఉండడంతో ఇదే తరహాలో ధరలు పెరుగుతాయని ఆశించి రైతులు మిర్చి సాగుపై ఆసక్తి కనబర్చారు. అనూహ్యంగా గతేడాది జనవరి నుంచి ధరలు తగ్గడంతోకోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన సరుకు కదలడం లేదు. 2023తో పోలిస్తే మేలైన రకాలకు క్వింటాలుకు రూ.10 నుంచి 15 వేల వరకు ధర తగ్గింది. మేలు రకాలు బాడిగ, దేవనారు డీలక్సు, తేజ వెరైటీలకు 2022, 2023 సంవత్సరాల్లో గరిష్టంగా రూ.20 వేల నుంచి రూ.28 వేల వరకు ధర పలికింది. గత ఏడాది, ఈ ఏడాది సగటున రూ.10 వేల నుంచి రూ.15 వేలు తగ్గింది. ఎకరాకు సగటున పది క్వింటాళ్ల మిర్చి దిగుబడి వస్తుందని అంచనా. ధర తగ్గడంతో ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు రైతులకు నష్టం వస్తోంది. గతేడాది ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ ఏడాదీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రస్తుతం గుంటూరు పరిసర ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీల్లో 18 లక్షల టిక్కిల మిర్చి నిల్వ ఉంది. ప్రస్తుతం రాయలసీమతో, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి రోజుకు 40 వేల నుంచి 60 వేల టిక్కిలు వస్తున్నాయి. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉన్న సరకు అమ్ముడుపోక, కొత్త సరకుకు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఎకరాకు రూ.లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు రెండేళ్ల క్రితం కనీసం లక్షన్నర వరకు లాభాలు వచ్చేవి. 2014లో ఎకరాకు రూ.లక్ష వరకు నష్టం వచ్చింది. 2015లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఎగుమతి ఆర్డర్లు తగ్గాయని, ఇతర రాష్ట్రాల్లో కూడా మిర్చి సాగు పెరిగిందని, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేదని చెబుతూ గత కొంతకాలంగా మిర్చి ధరలను వ్యాపారులు తగ్గిస్తున్నారు.

2లో

### నకిలీ నాటు కోళ్లకు కేరాఫ్ అడ్రస్

# చుట్టుగుంట సెంటర్



**గుంటూరు జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** గుంటూరులోని చుట్టుగుంట సెంటర్లో గత కొన్ని నెలలుగా సామాన్యులకు జేబులకు చిల్లులు పెడుతున్న నకిలీ నాటు కోళ్ల వ్యాపారులు. బ్రాయిలర్ క్రాసింగ్ కలర్ కోళ్లను నాటుకోడి పేరుతో విక్రయాలు చేస్తున్నారు. కిలో 800 /రూపాయలు చొప్పున విక్ర యిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో 350 రూపాయలు ఉన్న నాటుకోడి చుట్టుగుంట సెంటర్లో మాత్రం 800 నుంచి ?1000 దాకా ధర పలుకుతున్నది. అంత ధర పెట్టి కొన్న తర్వాత వండిన ఆ కూరలో రుచిలో మార్పు వస్తుంది బ్రాయిలర్ కోడిని తలపిస్తున్నదని బాధపడుతున్న మాంసప్రియులు. ఇది ఏమిటి అని ప్రశ్నించిన వారిపై అది నాటుకోడి అంటూ దౌర్జన్యానికి దిగుతున్న వ్యాపారుస్తులు ఇది కేవలం ఈ ఒక్క పండుగకే కాదు ప్రతి ఆదివారం జరుగుతున్న తంతు ఇంత దారుణంగా సామాన్యుల జేబులకు చిల్లులు పెడుతున్న ఈ విక్రయదారులను ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి మునిసిపల్ శాఖ అధికారులు సహాయంతో వీరిపై తగున చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నా బాధితులు..

## 50 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధికి అసిస్ట్ చేయూత




7లో

## చోర్.. బేజార్!



- దాచేపల్లిలో ఐదు ఇళ్లల్లో చోరీ
- రూ.4 లక్షల నగదు, బంగారు ఆభరణాల చోరీ
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

5లో...

మంగళవారం గంగిరెద్దుల మరియు ఎద్దుల ప్రదర్శనలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

ఎన్టీఆర్ స్టేడియం గ్రామీణ వాతావరణ శోభతో అలరారింది

6లో...

## నగరపాలక సంస్థ అధ్వర్యంలో అంబరానంటిన సంక్రాంతి సంబరాలు



## అద్దంకి కాలేజీ గ్రౌండ్‌లో

# వాకింగ్ ఫ్రెండ్స్



**బల్లికురవ/అద్దంకి జనవరి 15 (ఆంధ్రపత్రిక) ;** అద్దంకి ప్రజానీకానికి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియ జేస్తూనా వివిధ హోదాలో ఉన్న ఉద్యోగులు గత ఏడు సంవత్సరాల నుండి కులమతాలకు అతీతంగా 20 మంది ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 6:30 వరకు వాకిం గ్ చేస్తూ ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకుంటూ ఒకే రకం వాకింగ్ టీ షర్టు వేసుకొని వాకింగ్ చేస్తూ అందర్నీ పలకరిస్తూ చాలా ఆనందంగా గడుపుతూ ఉంటారు ప్రతిరోజు మీరు నగర పంచాయతీ పరిధిలోనీ ప్రజలందరూ కూడా సుఖశాంతులతోటి ఆయురారోగ్యాల తోటి ప్రశాంతంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నారు. ప్రజలకు సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో.. కె.కుమార్, జి.ఎలీషా, ఎం.గోపి, ఎం. జోసెఫ్,ఎస్కే.అబ్దుల్లా, చిరంజీ వి, డి.శ్రీధర్, యు.రాజాశేఖర్, వి.రామయ్య, బి.చంద్రశే ఖర్, జి.చంద్రారెడ్డి, ఎ.భానుప్రకాష్, కె.సురేష్, కె.కోటేశ్వర రావు, శివ ప్రసాద్, కళ్యాణ్ చక్రవర్తి, ఎం.శ్రీను, పి.శ్రీను, హరిబాబు, ఆనంద్, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, కోటేశ్వ రావు, పుల్లారావు, డి,శ్రీను, కే,శ్రీను సాంబశివరావు, సీ.నా రాయణరావు, మధు, సత్తార్ తదితరులు ఉన్నారు.

# అన్నం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన

## మొదటి బహుమతి విజేత పందిళ్లపల్లి దే..





**బాపట్ల బ్యూరో జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర స్థాయి నాట్టుబండి ఆకురాదా పోటీలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ పేర్కొన్నారు. సంక్రాతి పండుగను పురస్కరించుకొని బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం లోని ఆలపర్తి ఎంక్లేవ్ లో మంగళవారం ఎంతో వైభవం గా జరిగాయి. పూజా కార్యక్రమం నిర్వహించిన సతీష్ అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేసిన ఎద్దుల బండి ఎక్కి పోటీలను ప్రారంభించారు. మంగళవారం అర్ధరాత్రి వరకు పోటీలు జరిగాయి. అనంతరం మొదటి విజేత పందిళ్లపల్లి కి చెందిన మూగయ్య ఎడ్ల జత కి డీస్పీ రామాంజనేయులు బహుమతి అందించారు. పాల్గొన్న ప్రతి జతకి ఇత్తడి బిందె బకెట్ లను కమిటీ వారు అందించారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం భీమా వారి పాలెం వారు లేళ్ళ నరేంద్ర, రౌతు రాము, రౌతు శ్రీను, ఆళ్ళ శ్రీను, కాపు సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పర్యవేక్షణ చేశారు.

## సంక్షోభంలో

# మిర్చి రైతులు

(మొదటిపేజీ తరువాయి)

గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు మరింత తగ్గాయి. గరిష్ట ధర మేలు రకాలకు రూ.15 వేలు, సాధారణ రకాలకు రూ.13,500 మాత్రమే వస్తోంది. పేరెన్నిక స్పెషల్ వెరైటీలు తేజ, బాడిగ ధరలు కూడా భారీగా తగ్గాయి. తేజ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.15,500 మాత్రమే లభిస్తోంది. బాడిగ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.13,500 వస్తోంది. దేవనారు డీలక్స్ కనిష్టం రూ.8,500, గరిష్టం రూ.15 వేలు మాత్రమే లభిస్తోంది. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్న సరుకు ధరలు ఇంకా తగ్గుతున్నాయి. ధరల పతనంపై ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి సమీక్షా చేయలేదు. గిట్టుబాట ధర కల్పించి తమను ఆదుకోవాలని మిర్చి రైతులు కోరుతున్నారు.

# బధిర, మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో బెహన్జి కుమారి మాయావతి పుట్టినరోజు వేడుకలు



**బల్లికురవ /అద్దంకి జనవరి 15 (ఆంధ్రపత్రిక);** బెహెన్జీ కుమారి మాయావతి 69 వ పుట్టినరోజును అద్దంకిలోని మూగ చెవిటి పిల్లల ఆశ్రమంలో మాయావతి పేరు మీద పుట్టినరోజు కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంచి పెట్టడం జరిగినది. అక్కడికి వచ్చిన అందరుకు కూడా అందించడం కేకును అందరు కూడా కట్ చేసి పిల్లలకి తినిపించారు. ఈ సందర్భంగా మందా జోసఫ్ అద్దంకి నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. కుమారి మాయావతి. ఉత్తరప్రదేశ్లో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశారు ఆమె చేసిన టైమ్ అంతా కూడా బడుగు బలహీన వర్గాల కో సం వారి అభివృద్ధి కోసం ఈ వెనకబడ్డ వర్గాలు మరి యు షెడ్యూల్ క్యాస్ట్ షెడ్యూల్ తెగలు చదువుకోవాలి అం దరకి కూడా సంక్షేమ పథకాలు అందాలని ప్రతి కుటుం బానికి భూమి కావాలని 18 లక్షలు ఎకరాలు నిరుపేద లకు పంచినది ఎస్సీ ఎస్టీల మీద దాడులు చేసిన వ్యక్తుల్ని లాకప్ లో పెట్టించినది ఈ వర్గాలందరికి కూడా ఎన్నో రకాలుగా గవర్నమెంట్ ఉద్యోగాలు కానివ్వండి కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలు గానే ఎన్నో కూడా ఈ వర్గాలుకు ఇప్పి ంచినది అంతేకాదు ఆమె పరిపాలన ఇండియా మొత్తం కూడా శభాష్ అనిపించుకున్నది ఒక సందర్భంలో ప్రధాన మంత్రి పదవికి పోటీ పడిన వ్యక్తి కుమారి మాయావతి అలాంటి వ్యక్తి పుట్టినరోజును అద్దంకిలోని బదిలీలు పాఠశాలలో మూగ చెవిటి పిల్లలు మధ్య జరపడం చాలా సంతోషంగా ఉందని పలువురు వ్యక్తులు మాట్లాడారు ఇందులో బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు బాబురావు , పోనూరి నరేంద్ర, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ , జై భీమ్రావు భారత పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పులిపాటి హేబెలు, జ్యోతి మూర్తి, ఏపీ వెల్తరు అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు. నక్క కాంతారావు, అంకం నాగరాజు , జి రోషన్ బాబు బదిలీల పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభకు పట్టం కట్టేలా అర్బన్‌సీఐ,రూరల్ సీఐలకు దక్కిన పురస్కారాలు

**పోలీసు అధికారులకు ఉత్తమ పురస్కారాలు**

**బెస్ట్ పోలీస్‌స్టేషన్ పురస్కారం పొందిన అర్బన్ సీఐ పి రమేష్**

**బెస్టు ఇన్వెస్టిగేషన్ అధికారిగా రూరల్ సీఐ బి సుబ్బానాయుడు**





**చిలకలూరిపేటటౌన్ జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు పంచ కట్టుతో సాంప్రదాయబద్ధంగా తెలుగుదనం ఉట్టిపడేలా కుటుంబ సభ్యులతో కలసి వచ్చి పురస్కారాలను అందుకున్నారు.

పోలీసు శాఖలో ఉద్యోగం అంటే కత్తిమీద సాములాంటిదే. ఎప్పుడు ఏ ఉపద్రవం వస్తుందోనని నిత్యం అలర్ట్‌గా ఉండాలి. ఇతర ఉద్యోగుల మాదిరిగా వీరికి పండగలు, ఆదివారం సెలవులు ఉండవు. నెలలో 30 రోజులూ డ్యూటీలో ఉండాల్సిందే.యువతకు ఖాకీ కొలువుపై అమితమైన ప్రేమ ఉంటుంది. ఈ ఉద్యోగం కోసం సంవత్సరాల తరబడి అహర్నిశలు కష్టపడి చదువుతూ ఉంటారు. ప్రభుత్వ ఉద్యోగం అంటేనే ప్రజలకు సేవ చేయడం. అందునా ఖాకీ యూనిఫామ్ ఉద్యోగం అంటే ప్రజలకు దగ్గరవుతూ ప్రజలతో మమేకమవుతూ వారికి సేవ చేసే అవకాశం ఉంటుంది. . కష్టం వస్తే దేవుడు వస్తాడో రాడో తెలీదు కానీ ఆపద ఉంది అని తెలియగానే పోలీసులు మాత్రం వస్తారు అనే మాటలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు.

పల్నాడు జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసుల పనితీరును బేరీజు వేసి వారి ప్రతిభను పోల్చుతున్నారు. ఉత్తమంగా ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వాటిని ఎఫ్?ఐఆర్? నమోదుకు కావాల్సిన విధంగా రాయించారనే విషయాన్ని రిసెప్షనిస్టు విభాగంలో చూస్తారు. అదే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు, క్లూస్ టీం, సీసీ కెమెరాలు ఇలా ప్రతి విభాగంలో పనితీరును చూసి ప్రతిభ కనబరిచిన వాళ్లను జోన్ల వారీగా గుర్తించి ప్రశంసా పత్రాలు అందిస్తున్నారు.ఇందులో భాగంగానే చిలకలూరిపేట అర్బన్, రూరల్ పోలీసు అధికారులు. అర్బన్ సీఐ పి రమేష్, రూరల్ సీఐ బి సుబ్బనాయుడు ఇరువురు కూడా యువకులు కావడం, ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యం ఉండటం, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేస్తుండటంతో జిల్లా స్థాయిలో ఇరువురికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పురస్కరాలు పొందారు వీరితో ఆయా స్టేషన్‌లలో పనిచేస్తున్న ఎస్ఐలు, వివిధ కానిస్టేబుళ్లు సైతం పురస్కారం అందుకున్నారు. ఇదంతా ఇరువురు సీఐల చొరవ, వారి ధైర్య సాహసల ప్రతిభ నైపుణ్యం వల్లే సాధ్యం అయింది.

బెస్ట్ పోలీస్‌స్టేషన్ పురస్కారం పొందిన అర్బన్ సీఐ పి రమేష్..

ప్రజలతో ఉంటూ ప్రజలతో మమేకమవుతూ వారికి సేవలు అందిస్తు అర్బన్ సీఐ పి రమేష్ పల్నాడు జిల్లాలో బెస్ట్ పోలీస్‌స్టేషన్ ఓవరాల్ ఫెర్ఫామెన్స్ పురస్కరం పొందారు. ఖాకీ ఉద్యోగానికి గౌరవం వచ్చే విధంగా పని చేస్తూ. మానవత్వాన్ని చాటుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి సరికొత్త అర్థాన్ని చెప్పారు.తన వద్దకు ప్రతి కేసును క్షణ్ణంగా పరిశీలించి, బాధితుల నుంచి వివరాలు కనుక్కొని వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటారు. రిసెప్షన్ నుంచి కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ వరకు బాధ్యతాయుతంగా పనిచేసిన విధానాన్ని పరిశీలించి ఎస్పీ ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ప్రకటించారు. దీంతో పాటు కేసుల పురోగతిలోనూ ముందంజలో ఉండటంతో అర్బన్ సీఐ ఆ పురస్కారాన్ని అందుకున్నారు. వ్యక్తిగతంలో ఆయన పనితీరు, సామర్థం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని పి రమేష్ బెస్ట్ సీఐ ఆవార్డు కూడా సొంతం చేసుకోవడం విశేషం. అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న జీవీ సుబ్బారావు, హెూమ్ గార్డుగా పనిచేసే ఎండీ ఇబ్రహీంలు కూడా పురస్కారాలు అందుకున్నారు.

బెస్టు ఇన్వెస్టిగేషన్ అధికారిగా రూరల్ సీఐ బి సుబ్బానాయుడు

ఉత్తమ ఇన్వెస్టిగేషన్ అధికారిగా రూరల్ సీఐ బి సుబ్బానాయుడు పురస్కారం అందుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యధికంగా ఉండే చిలకలూరిపేటరూరల్ సర్కిల్ పరిధిలో ఆయన అతి తక్కువ కాలంలోనే ప్రజలకు చేరువయ్యారు. ప్రజలకు అనేక రకమైన ఇబ్బందులు కూడా ఎదురవుతూ ఉంటాయి. ఈ సమస్యలపై పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలంటేనే భయపడుతుంటారు. కానీ ఇలాంటి మాటలు ఈ అధికారికి వర్తించవు. సర్కిల్ ఇన్స్పెక్టర్ అనే పదానికి కొత్త అర్థం తెలిపేలా సామాన్య ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇలాగే ఉంటుంది కావచ్చనే భావనను కల్పిస్తున్నారు. నేరం జరిగిన వెంటనే అనేక కేసుల్లో చురుకైన దర్యాప్తు నిర్వహించి, దోషులను పట్టుకోవడంతో పాటు, బాధితులకు సొమ్ము రికవరీ చేయడంలోనూ సుబ్బానాయుడు ముందంజలో ఉన్నారు. అందుకే జిల్లా ఎస్పీ ఉత్తమ ఇన్వెస్టిగేషన్ అధికారిగా సుబ్బానాయుడు కు అవార్డు బహుకరించారు. ఆయన పరిధిలో ఉన్న చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్‌కుమార్ ఉత్తమ ఎస్ఐ గా అవార్డు అందుకోవడం విశేషం.

# ఇంటింటా సంక్రాంతి... అంబరాన్నంటిన సంబరాలు





**సత్తెనపల్లి, జనవరి 15(ఆంధ్రపత్రిక):** సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.ముఖ్యంగా పల్లెల్లో ఎక్కడ చూసినా సంక్రాంతి సందడి కనిపిస్తోంది.కొత్త అల్లుళ్లు, ఆడపడుచులు, చుట్టాలు, మిత్రుల రాకతో గ్రామాల్లో సంక్రాంతి కళ నెలకొంది. వ్యాపారాలు, ఉద్యోగాల కోసం పట్నంబాట పట్టిన వారు తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నారు. ప్రజలంతా అయినవారి మధ్య పండగ జరుకుంటండంతో పల్లెలన్నీ కోలాహలంగా మారాయి. మూడు రోజుల పాటు సందడిగా సాగన సంక్రాంతి సంబరాల్లో రంగవల్లులు, భోగి మంటలతో భోగిపండుకు స్వాగతం పలికిన తెలుగువారు.. అదే సందడితో సంక్రాంతికి స్వాగతం పలికారు. అలాగే మకర సంక్రాంతికి స్వాగతం పలుకుతూ పక్షం రోజులుగా గంగిరెద్దులు పల్లెల్లో సందడి చేస్తున్నాయి. ధనుర్మాసం కావడంతో ఉదయమే చేతిలో చెక్కలు, నుదుట నామాలు, మెడలో పూలదండలతో హరిదాసుల సంకీర్తనలు వినిపిస్తున్నాయి. మకర సంక్రాంతి, కనుమ పండుగల నేపథ్యంలో సంబరాలు అంబరాన్నంటన్నాయి. పిండివంటలు.కొత్త బట్టలు... ఇక గ్రామాల్లో ఎక్కడ చూసినా పిండివంటల ఘుమఘుమలే. సంక్రాంతి అంటే గుర్తుకు వచ్చే అరిసెలు, బూరెలు, గారెలు, బొబ్బట్లు, కాజాలు, సున్నుండలు, లడ్డూలు, పూతరేకులు, కజ్జికాయలు, జంతికలు, అప్పడాలు ఇలా ఒక్కో ఇంట్లో నాలుగైదు రకాల పిండివంటలు సిద్ధం చేశారు. ఇక కొత్తబట్టల సంగతి సరేసరే.. ఏడాదంతా సంక్రాంతికి వేసుకునే కొత్తబట్టల గురించే ఆలోచిస్తారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజలంతా హాయిగా షాపింగ్ చేసేశారు. ఎక్కడ చూసినా షాపింగ్ మాల్స్ కిటకిటలాడిపోయాయి. సంక్రాంతి అంటే కొత్తబట్టలు ఉండాల్సిందే. దీంతో వ్యాపారులు కూడా భారీగానే అమ్మకాలు జరిపారు. కొన్ని ప్రాంతాల్లో గత ఏడాది కంటే రెట్టింపు వ్యాపారం జరిగింది. పందెం కోళ్ల జోరు..సంక్రాంతి అంటే ఠక్కున గుర్తొచ్చేది కోడి పందేలు. పందెం పుంజు బరిలో దిగనిదే సంక్రాంతి సందడి పరిపూర్ణం కాదు. ఎప్పటిలాగే కోడి పందేలు కూడా సందడిగా సాగాయి. కోర్టు ఆంక్షలు, పోలీసుల హెచ్చరికలు ఉన్నా పందెం రాయుళ్లు మాత్రం వెనక్కితగ్గలేదు.మొత్తం మీద ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగానే ముగిశాయి.

# టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా గోపూజ



**పెదనందిపాడు జనవరి 15 (ఆంధ్రపత్రిక)** : తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో. పెదనందిపాడు లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలో. బుధవారం కనుమ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేష సాయి (మారుతి) ఆధ్వర్యంలో అనంత చార్యులు విష్ణు పారాయణం.గో పూజా కార్యక్ర మాన్నిఅత్యంత వైభవంగా నిర్వహించారు. ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు అమ్మడు మాట్లాడుతూ సకల దేవత స్వరూపమైన గోమాతను పూజించడం వల్ల సకల పాప హరణం కలుగుతుందన్నారు. నందిపాటి తులసి ఉపన్యాసించారు.ఈ కార్యక్రమంలో తాత శ్రీరంగ నాయకులు శ్యామలాదేవి దంపతులు వేదాంతం ధనలక్ష్మి. కొల్లా చిట్టెమ్మ. వరలక్ష్మి .సరిత. కుమారి. జ్యోతి. పద్మజ. విజయలక్ష్మి. మల్లేశ్వరి. పుష్పావతి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసంచేసిన వ్యక్తి అరెస్ట్



**సత్తెనపల్లి,జనవరి 15(ఆంధ్రపత్రిక) :** సత్తెనపల్లి నియోజికవం లోని రాజకీయ నాయకుల పేర్లు చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తున్న అమాస భాను అలియాస్ పవన్, రాజేష్ ను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐబి బ్రహ్మయ్య, పట్టణ ఎస్సై ఎం సంధ్యారాణి బుధవారం తెలిపారు. చిత్తూరు జిల్లాకు చెందిన అమాస భాను చెడు వ్యసనాలకు అలవాటు పడి గతంలో రాజకీయ నాయకుల వద్ద పి ఆర్ ఓ గా పనిచేసాడని, చాలా మంది నాయకులు తెలుసని ఆ పలుకబడితో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేశాడని తెలిపారు. ఆ తరువాత అతని పై చిత్తూరు జిల్లాలో పలు కేసు కేసులు నమోదైనట్లు చెప్పారు. అరెస్టు కాబడి బెయిల్ పై బయటకు వచ్చినా కూడా అతనిలో మార్పు రాలేదు... ఆ క్రమంలో మరలా గతంలో మాదిరిగానే మరలా ఉద్యోగాలను ఇప్పిస్తానని చీటింగ్ చేస్తూ తనకు పరిచయమైనా 2వ ముద్దాయి అయిన నాగమల్లేశ్వరరావు తో పరిచయం ఏర్పడి, అతని సపోర్ట్ తో సత్తెనపల్లి నియోజకవర్గంలోని పొలిటికల్ వాట్సప్ గ్రూప్ లలో ఉన్న సభ్యుల ఫోన్ నంబర్లను సేకరించి, వారికి ఫోన్లు చేసి రాజమండ్రి, తిరుపతి, రేణిగుంట ఎయిర్ పోర్టులలో జాబ్స్ ఇప్పిస్తానని నమ్మబలికి ఫోన్ పే ద్వారా డబ్బులు చేస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ, సత్తెనపల్లి డీఎస్పీ ఉత్తర్వుల మేరకు సత్తెనపల్లి టౌన్ సిబ్బంది ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

# ఘనంగా తూబాడు పూనీత వనచిన్నప్ప దేవాలయం వార్షికోత్సవం



నాదెండ్ల జనవరి 15(ఆంధ్రపత్రిక): మండలంలోని తూబాడు పునీత వన చిన్నప్ప దేవాలయ వార్షికోత్సవ మహోత్సవాన్ని బుధవారం గ్రామస్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్సీఎం మత గురువు ఫాదర్ పెంటారెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం దివ్య పూజ బలి, అర్పించారు తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. రాత్రికి భక్తులు భక్తులు భక్తులు కానుకలు, కొవ్వొత్తులు సమర్పించారు. రాత్రిపూట తేరును ట్రాక్టర్ పై అమర్చి గ్రామంలో పవనాసంచా కాలుస్తూ బ్యాండ్ మేళాలు తో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుండి పలువురు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ తల తోటి రాణి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విచారణ గురువు ఫాదర్ లింగారెడ్డి, లుద్ రెడ్డి మర్రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి పరువు ఫాదర్లు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. చిలకలూరిపేట రూరల్ సీఐ బత్తిన సుబ్బ నాయుడు, నాదెండ్ల ఎస్సై పుల్లారావు ఆధ్వర్యంలో పలువురు ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబులు, కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ బందోబస్తు నిర్వహించారు.

# అత్యంత వైభవంగా గోదాదేవి శ్రీ రంగనాధుల కళ్యాణం





**రాజుపాలెం, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో నిర్మితమై కొలువై ఉన్న పద్మావతి గోదా దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సంక్రాంతి పండుగ పురక్షించుకొని గోదా శ్రీ రంగనాధుల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగింది. ఆలయ ధర్మకర్త పొత్తూరి వెంకటరమ సుబ్బారావు దంపతులు ఆలయంలో ప్రత్యేక హెూమాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి కల్యాణంలో అనేకమంది పుణ్య దంపతులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి భక్తి భజన పాటకచేరి, కోలాటం, రాత్రి సమయంలో భక్త చింతామణి పూర్తి నాటకం నిర్వహించారు. అమ్మవారి కళ్యాణం అనంతరం దేవత మూర్తుల విగ్రహాలను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని గోశాలలో సుమారు 25 గోవులు ఆలయ సంరక్షణలో ఉన్నాయని, ఆలయ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆలయ ధర్మకర్త తెలియజేశారు. ఏడాదిలో పలుసార్లు ఆలయం వద్ద అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, పౌరాణిక నాటకాలు ఎంతో ఖర్చు చేసి ప్రజల ఆనందం కోసం ధర్మకర్త నిర్వహించటం అభినందనీయమని ప్రజల తెలుపుతున్నారు.

# పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ ముసలయ్యకు నివాళులర్పించిన మర్రి రాజశేఖర్

**యడ్లపాడు జనవరి 15(ఆంధ్రపత్రిక):** గ్రామ పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ కారసాల ముసలయ్య ఈరోజు వేకువజామున తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద కు వచ్చి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించచరు. ఆయన వెంట బొంతా ప్రభుదాస్ , కారసాల కోటి ,యడ్లూరి అశోక్ , హనుమయ్య , సుబ్బారావు , నాగేశ్వరావు , కల్లూరి బుల్లాయ్,కల్లూరి శ్రీనివాస్, బండ్ల సాంబయ్య ,రాములు , ముత్తవరపు సుబ్బారావు , పోపూరి రాఘవయ్య , రత్తయ్య , కారసాల వినోద్,రవీంద్ర ,పున్నయ్య , ఏసుదాసు, తదితరులున్నారు.



# ఘనంగా ముత్యాలమ్మ తల్లి తిరునాళ్లు

**రాజుపాలెం, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని అనుపాలెం గ్రామంలో కొండపై కొలువుతీరిన శ్రీ ముత్యాలమ్మ తల్లి తిరుణాల అత్యంత వైభవంగా ప్రజలు నిర్వహించుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయ ధర్మకర్త సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. తిరుణాలలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా భక్తులు మొక్కులు స్థానిక ఎస్సై వేణుగోపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# తండ్రి అడుగుజాడల్లో కుమార్తెలు

- ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు
- స్వర్ణ కుమారి, నవ్య చేతుల మీదగా మహిళలకు
- బహుమతులు. అందజేయుట
- సమాజ సేవలో మా వంతు కృషి
- తండ్రి అడుగుజాడల్లో సువర్ణ కుమారి నవ్య,



**బెల్లంకొండ, జనవరి15( ఆంధ్ర పత్రిక ):-** బెల్లంకొండ మండలం చంద్రా రాజుపాలెం గ్రామంలో సంక్రాంతి కనుమ పండుగలు పురస్కరించుకొని మహిళలు మహారాణులు వారిలో నైపుణ్యాలు వెలుగుతీయుటకు బీసీ సెల్ గుంజ గంగారావు, ఆధ్వర్యంలో వారికి ముగ్గులు పోటీలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు సహకారంతో గుంజ గంగారం నిర్వహించడం జరిగినది స్థానిక మహిళల పాల్గొని అందమైన ముగ్గు వేసి నైపుణ్యాన్ని సాటిన మహిళలు ఈ ముగ్గులు పోటీల్లో గెలుపొందిన మహిళలకు గుంజ గంగారావు కుమార్తె చేతుల మీదుగా మొదటి బహుమతి, 3,000 రెండవ బహుమతి,2000,. మూడవ బహుమతి,1000 గెలుపొందిన మహిళలకు అందజేసినారు సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు ఓర్చు రాంబాబు మాట్లాడుతూ పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని సేవ భావంతో కలిగా ఉండాలని తన తండ్రి అడుగు జాడల్లో తండ్రిని అనుసరిస్తూ తండ్రి చేపట్టి కార్యక్రమంలో వాళ్ళు భాగస్తులుగా ఉంటారని అంతేకాకుండా సువర్ణ కుమారి, నవ్య వారి చేతుల మీదగా చీరల పంపిణీ చేశారని రాంబాబు తెలియజేసినారు బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు మాట్లాడుతూ పెదకూరపాడు శాసనసభ్యులు భాషా ప్రవీణ్ ఆదేశాలు శిరసవహిస్తామని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ. ఇతరులకు నా వంతు సహాయము అందిస్తున్నాని ఈరోజు పండగ సందర్భంగా నా కుమార్తెలు నాతో ఈ ప్రోగ్రాం లో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉన్నదని తెలియజేసినారు ముందు ముందు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం, ప్రవీణ్ అండదండలతో గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తానని ఈరోజు ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఎక్కువ మంది పాల్గొని. ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీయాలని ఈ ఉద్దేశంతో ఈ ఈ ముగ్గులు పోటీలు పెట్టినట్టు గంగారావు తెలిపారు ఈ కార్యక్రమంలో, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓర్చు రాంబాబు. లక్ష్మయ్య, తమ్మిశెట్టి వెంకటగిరి బత్తుల శీను, కొండ, తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా సంక్రాంతి పండగ

### హైకోర్టు సీనియర్ న్యాయవాది నర్రా శ్రీనివాసరావు




**యడ్లపాడు జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** మతాలకు అతీతంగా సాంప్రదాయ పద్ధతిలో తెలుగు రాష్ట్రాలలో మూడు రోజుల సంక్రాంతి పండుగను ప్రతి ఇంట ఎంతో సంతోషంగా జరుపుకుంటారని హైకోర్టు సీనియర్ న్యాయవాది నర్రా.శ్రీనివాసరావు అన్నారు మండలంలోని లింగారావుపాలెం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో 45వ సంక్రాంతి సాంస్కృతిక క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తెలుగు వెలుగులతో నిర్వహిస్తారన్నారు ఇతర రాష్ట్రాలలో ఇతర దేశాలలో ఉంటున్నవారు సంక్రాంతి పండుగకు పిల్లాపాపలతో సొంత గ్రామాలకు చేరుకుంటారన్నారు. ప్రతి ఇంటిలో కొత్త పంటలు కళకళలాడుతాయన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ,భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో గత 45 సంవత్సరాల నుండి ఎంతో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని వారికీ నా అభినందనలు తెలుపుతున్నాను అన్నారు చిన్నారులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన ఎంతో ఆసక్తిగా ఉందన్నారు మూడు రోజులు సమయంలోనే కోలాట బృందాన్ని తయారుచేసిన కోలాటం మాస్టర్ ను అభినందిస్తున్నానన్నారు విద్యార్థులు ప్రాథమిక దశ నుండి మంచి భావాలకు అలవాటు పడి నాణ్యమైన విద్యతో పై స్థాయికి ఎదిగి జన్మనిచ్చిన గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకార అందించాలన్నారు ప్రస్తుత తరుణంలో కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడి తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారు అని ఇలాంటి మత్తు డ్రగ్స్ కు సంబంధించిన కేసులు తమ దృష్టికి వచ్చాయన్నారు పిల్లలు ప్రాథమిక దశలోనే సెల్ ఫోన్లు వీడియోలు టీవీల పై ఆసక్తి పెంచుకొని చదువుని నిర్వీర్యం చేస్తున్నారన్నారు పిల్లలకు ఎలాంటి వాటిపై దృష్టి మరల్చకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు ప్రతి విద్యార్థి ప్రతిరోజు వార్తాపత్రిక చదివి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆ లోకం పెద్దబ్బాయి, నంబూరు నరసింహారావు, ఆ లోకం చంద్రశేఖర్, పావులూరి శేషగిరి, గ్రామ సర్పంచ్ షేక్ కరిమూన్, కట్ట శ్రీహరి, నూతలపాటి కాళిదాసు,సొంటినేని చంద్రశేఖర్, పాల్గొని యువతీ యువకులకు కొన్ని సూచనలు చేశారు అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

# ముగిసిన గ్రామీణ క్రీడా పోటీలు



**ఎదనందిపాడు జనవరి 15(ఆంధ్రపత్రిక) :** పెదనందిపాడు లో కామ్రేడ్ కొల్లా వెంకయ్య మెమోరియల్ గ్రంథాలయం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామీణ క్రీడా పోటీలు మంగళవారం రాత్రి తో ముగిసాయి. 13 విభాగాలలో ఆటల పోటీలు జరిగాయి. ప్రతి పోటీకి ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. డాక్టర్ కొల్లా రాజ మోహన్ రావు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాక మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని, గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ గత 25 సంవత్సరాలు పైగా ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగటానికి విద్యతోపాటు క్రీడలు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడా పోటీలలో కర్ర సాము ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. శ్రీ శ్రీ గేయాలు అలరించాయి. ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహనీయుల ఫోటోల గుర్తింపు పోటీ ఈ ఏడాది ప్రత్యేకంగా నిలిచింది. బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రావి శివరామకృష్ణయ్య మాట్లాడుతూ మరుగున పడిపోతున్న ఈగ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ రాజ మోహన్ రావు గత 25 సంవత్సరాలు పైగా క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఆటల పోటీలలో పాల్గొన్న అందరికీ అభినందనలు తెలిపారు. యార్లగడ్డ అంకమ్మ చౌదరి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమిలో సహజమని ప్రయత్నించటమే విజయానికి పునాది అని తెలిపారు. నేటి బాలలు క్రీడలకు దూరమవుతున్నారని ఈ పోటీల ద్వారా అయినా క్రీడల మీద ఆసక్తి పెంచుకోవాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొల్లా హేమంతి దేవి. డాక్టర్ కొల్లా అమర్ కొల్లా భాగ్యమాల, ఉపాధ్యాయిని మక్కెన జవహర్ రాణి, నన్నపనేని వెంకట్రావు, కొల్లా వెంకయ్య చౌదరి, రామన్, జగదీష్, నిర్మల, సుజయ్, చెవుల రాము, డి శ్రీనివాసరావు. సిహెచ్ శ్రీను.నిమ్మగడ్డ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చోోర్..బజార్

-రూ.4 లక్షల నగదు, బంగారు ఆభరణాల చోరీ.
-దర్యాప్తు చేపట్టిన పోలీసులు.
-త్వరలో దోపిడికి పాల్పడిన వారిని పట్టుకుంటాం.
-గురజాల డిఎస్పీ జగదీష్.






**దాచేపల్లి, జనవరి 15(ఆంధ్రపత్రిక) :** దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో తాళం వేసిన ఇళ్ల లో గుర్తు తెలియని దొంగలు భారీ దోపిడి కి పాల్పడిన సంఘటన దాచేపల్లి పట్టణ పరిసర ప్రాంతాల్లో సంచలనం రేకెత్తించింది.సంక్రాంతి పండుగ కు తాళాలు వేసి ఊర్ల కు వెళ్ళిన వారి ఇళ్ళ ను లక్ష్యం గా చేసుకున్న దొంగలు బుధవారం తెల్లవారుజామున నగర పంచాయతీ పరిధిలోని నడికుడి సాయిబాబా ఆలయం సమీపంలో,ఇతర చోట్ల 5 ఇళ్ల లో చోరికి పాల్పడి రూ.4 లక్షల నగదు, బంగారు ఆభరణాలు చోరికి పాల్పడినట్లు తెలిసింది.పూర్తి స్థాయి విచారణ జరుగుతున్న ట్లు పోలీసులు తెలిపారు. నడికుడిలో సీసీ కెమెరాలు పగలగొట్టి మరీ దోపిడికీ పాల్పడినట్లు తెలిసింది.దోపిడీ ఘటనలపై పూర్తి స్థాయి విచారణ.దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో 5 ఇళ్లు, గురజాల మండలం పరిధిలో కూడా తాళం వేసిన ఇళ్ల లో గుర్తు తెలియని దొంగలు దోపిడీ కి పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని గురజాల డిఎస్పీ జగదీష్ తెలిపారు.ఈ మేరకు డివిజన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికుడి,ఇతర ప్రాంతాల్లో 5 ఇళ్ల లో తాళాలు పగులగొట్టి దోపిడికి పాల్పడినట్లు దాచేపల్లి ఇన్స్పెక్టర్ సమాచారం ఇచ్చారని, పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు డిఎస్పీ తెలిపారు.అధేవిదంగా గురజాల మండలం లో కూడా మరో 5 ఇళ్ల లో దోపిడీ జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతు న్నామన్నారు.క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో దోపిడికి పాల్పడిన వారిని గుర్తించి త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.ఇళ్ళ కు తాళాలు వేసి ఊర్లు వేళ్ళే ప్రజలు లాక్ డౌన్ మానిటరింగ్ సిస్టమ్ ను వినియోగించుకోవాలని సూచించారు.ఊర్ల కు వెళ్ళే వాళ్ళు ముందుగా పోలీసులకు ఇస్తే మీ యింటికి సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేస్తామని డిఎస్పీ తెలిపారు.నేరుగా పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వకపోయిన మీ ఏరియాలోని మహిళ పోలీసు కు సమాచారం ఇచ్చిన తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పేర్కొన్నారు.

### పల్నాడు జిల్లా వాలంటీర్స్ అధ్యక్షునిగా

# మోర్తల ఉమామహేశ్వరరెడ్డి



**రెంటచింతల జనవరి 15(ఆంధ్రపత్రిక) :**మండల కేంద్రమైన రెంటచింతలకు చెందిన మోర్తల ఉమామహేశ్వరరెడ్డిని పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైస్సార్ సీపీ వాలంటీర్స్ విభాగం అధ్యక్షునిగా నియమిస్తూ మంగళవారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా వాలంటీర్స్ విభాగం అధ్యక్షుడుగా నియమించ దానికి కృషి చేసిన పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, పార్టీ పెద్దలకు, మండల పార్టీ నాయకులకు ఈ నందర్భంగా ఉమామహేశ్వరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రముఖ వైద్యులు డాక్టర్ ముస్తఫా ఆకస్మిక మృతి



**గుంటూరు జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** గుంటూరులోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ముస్తఫా మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. కరోనా సమయంలో ఎంతోమంది పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించినటువంటి గొప్ప మనసున్న మనిషి అని, ప్రస్తుతం ఇప్పటి కూడను ఎన్నో సామాజిక సేవలు చేస్తున్నారని ఆయన మృతి తీరని విషాదమని వైద్య సిబ్బంది తెలిపారు

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అంబరానంటిన

# సంక్రాంతి సంబరాలు

**గుంటూరు జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం గంగిరెద్దుల మరియు ఎద్దుల ప్రదర్శనలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, కర్రసాము, కోలాటం (మహిళలు, పురుషులు), స్టార్ మ్యూజికల్ నైట్, కాంతారా యాక్ట్, జగలర్స్ షో, బటర్ ఫ్లై, రోబో యాక్ట్ ప్రదర్శనలతో ఎన్టీఆర్ స్టేడియం గ్రామీణ వాతావరణ శోభతో అలరారింది. సంబరాల్లో ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ గారు పాల్గొన్నారు. సంబరాల్లో చివరి రోజైన బుధవారం కనుమ పండుగరోజు గాలిపటాలు ఎగరేయడం, ప్రాసమణి గారి ప్రోగ్రామ్, మ్యాజిక్ షో(ఇల్ యూజన్ షో), క్లాసికల్, ఫోక్ డ్యాన్స్(ఖలీల్), వాసవి ఆర్కెస్ట్రా వారి ప్రదర్శనలతో స్టేడియంకు హాజరైన ప్రజలు ఉత్సాహంతో తిలకించారు. ఈ సందర్భంగా సంబరాలను హాజరైన నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు గారు మాట్లాడతూ నగరాల్లో నివసించే ప్రతి ఒక్కరీ మూలాలు గ్రామాలతో ముడిపడి ఉంటాయని, రైతులు సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందన్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి పంటలు బాగా పండాయని, పండిన పంటలకు తగిన గిట్టుబాటు ధర అంది రైతుల ఇంట క్రాంతి ఈ సంక్రాంతి ఇవ్వాలని ఆకాంక్షించారు. సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో సాంప్రదాయ సంక్రాంతి సంబరాల ద్వారా నగర వాసులను అలరించడానికి జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు కృషి అభినందనీయమన్నారు. గతంలో తాము పశ్చిమ ఎంఎల్ఏగా ఉన్నప్పుడు కూడా సంబరాలు ఘనంగా నిర్వహించామని, ప్రస్తుతం తిరిగి ఆవిధంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు గారు మాట్లాడుతూ చాలా ఏళ్ల అనంతరం నగర ప్రజలందరినీ అలరించేలా కూటమి ప్రభుత్వ హయాంలో సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయన్నారు. సంక్రాంతి



అంటేనే ప్రతి ఇంట ఆనంద క్రాంతి వెల్లివిరియడమని, ఇటువంటి సంబరాలు ప్రతి ఏడాది జరగాలని కోరారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు మాట్లాడుతూ జిఎంసి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు కుటుంబ సభ్యులు అందరినీ అలరిస్తాయని, ప్రతి ఒక్కరూ సంబరాల్లో పాల్గొని ఆనందించేలా వివిధ కళారూపాలు, ప్రదర్శనలు ఉన్నాయన్నారు. సంబరాల్లో ప్రతి రోజు వయస్సుతో సంబందం లేకుండా వేల మంది ప్రజలు హాజరై ఆనందించారన్నారు. జిఎంసి టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర గారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతీ, సాంప్రదాయాలను సంక్రాంతి సంబరాల ద్వారా నేటి తరానికి జిఎంసి అందించడం అభినందనీయమన్నారు. సంబరాల నిర్వహణలో నగర కమిషనర్, ఆర్గనైజింగ్ కమిటి, అధికారులు, కార్మికులు విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృత, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఈ.వరప్రసాద్, కె.కోటేశ్వరరావు, వి.పద్మజ, బాలాజీ, మీరావలి, చిస్టి, నిర్వహణ కమిటి సభ్యులు డి.శ్రీనివాసరావు, విజయలక్ష్మీ, కాశయ్య, నసీర్ అహ్మద్, లోకేశ్వరరావు, ఉషారాణి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో ఆగిన పసి గుండె

- వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ వాపోయిన తల్లి దండ్రులు
- మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి ఎమ్మారై స్కానింగ్ మిషన్లో ఆగిన 14 నెలల పాప గుండె.
-15 4 రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద పాప కుటుంబీకులు



**మంగళగిరి జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** కాకినాడకు చెందిన కొంతం గంగరాజు, కుమారి దంపతులకు 14 నెలల పాప తన్వి శ్రీ గత నెల రోజుల క్రితం ఆగి ఉన్న ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడిపోగా మెడ లోపలి భాగంలో స్వల్ప గాయమైంది. దీంతో తల్లిదండ్రులు గత మూడు రోజుల క్రితం మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. అప్పటివరకు ఆడుకుంటూనే ఉన్న తన్వి శ్రీ ని బుధవారం ఉదయం ఎయిమ్స్ ఆసుపత్రిలోని ఎమ్మారై స్కానింగ్ కు తీసుకువెళ్లారు. వైద్యులు పాపకు మత్తు ఇచ్చారని తల్లిదండ్రులు తెలిపారు. అర్ధగంట తరువాత పాప స్కానింగ్ మిషీన్ లోనే చనిపోయిందని, క్యాన్సర్ అని వైద్యులు తెలిపారని తల్లి కుమారి ఆవేదన వ్యక్తం చేసింది. అప్పటివరకు జూనియర్ వైద్యులు వైద్యం అందించగా పాప మృతితో సీనియర్ వైద్యులు వచ్చి పరిశీలించారని తెలిపారు.పాప మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని, అప్పటివరకు ఆడుకుంటున్న తన్వి శ్రీ హఠాత్తుగా మృతి చెందడం తీవ్ర మనోవేదన కలిగించిందని తల్లి కుమారి కన్నీటిపర్యంతమయ్యింది నిర్ధారణ లేకుండా తన్వి శ్రీ కి క్యాన్సర్ అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. తన్వి శ్రీ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. తీవ్ర మనోవేధనతో తన్వి శ్రీ తల్లిదండ్రులు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా పోలీసులు విచారణ చేపట్టారు. దేశంలోనే ప్రసిద్ధి గాంచిన ఎయిమ్స్ వంటి వైద్యశాలలో ఈ తరహా ఘటన చోటు చేసుకోవడం పట్ల పలువురు విమర్శలు గుర్తిస్తున్నారు.

# ప్రజలు లాక్ మానిటరింగ్ సిస్టంను ఉపయోగించు కోవాలి

## డి ఎస్ పి జగదీశ్



**గురజాల, జనవరి 15(ఆంధ్రపత్రిక) :** గురజాల మండలం లో జరిగిన దొంగతనాలు సంఘటన నేపథ్యంలో ప్రజలు లాక్ మానిటరింగ్ సిస్టం ను ఉపయోగించు కోవాలి అని డి ఎస్ పి జగదీశ్ కోరారు. ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే పరిస్థితి లో పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అలా ఇచ్చిన ఇళ్లకు పోలీస్ వారే సి సి కెమెరా బిగించి మానిటర్ చేస్తూ ఆయా ప్రదేశాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు.వరుస దొంగతనాలు నేపథ్యంలో ఆయన బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గురజాల మండలం లో 4 ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి అని చెప్పారు.విషయం తెలుసుకున్న వెంటనే మా సిబ్బంది తో సంఘటన స్థలాన్ని పరిశీలించాము అని సిసి ఫుటేజ్ లు మరియు క్లూస్ టీమ్ ద్వారా నిందితులను త్వరగా పట్టుకుంటామని చెప్పారు.

## తెలుగుదేశం పార్టీ జీవిత సభ్యత్వం

# తీసుకున్న పితాళ్ళ మస్తాన్ రావు

- నారా లోకేష్ మంగళగిరి ని అభివృద్ధి చేస్తున్న తీరు ఎంత.గానో ఆకట్టుకుంది.



**మంగళగిరి జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** మంగళగిరి ప్రముఖ వ్యాపార, పారిశ్రా మికవేత్త న్యాయవాది పితాళ్ళ మస్తాన్ రావు. తెలుగుదేశం పార్టీలో లక్ష రూపాయల జీవిత సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన 1995 నుంచి తెలుగుదేశం పార్టీలో ఉన్నానని తెలిపారు. నారా లోకేష్ భారీ మెజార్టీతో మంగళగిరిలో గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మంగళగిరిని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీని ఆయన మరింత బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషి తనను ఎంతగానో ఆకట్టుకుందని ఈ నేపథ్యంలో తాను పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని నిర్ణయించినట్లు చెప్పారు. నారా లోకేష్ కృషికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## నేటి నుండి లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో

# శివ స్వాములకి అన్న సంతర్పణ

**గురజాల, జనవరి 15(ఆంధ్రపత్రిక) :**నేటి నుండి జంగమహేశ్వర పురం లోని పల్నాడు యాదాద్రి శ్రీ దేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం లోశివ స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుంది అని ఆలయ కమిటీ వారు తెలియచేసారు. ఈ కార్యక్రమం జనవరి 16 నుంచి ఫిబ్రవరి 28వరకు నిర్వహించబడును అని స్వాములందరు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరు అని ఆలయ కమిటీ వారు తెలియచేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల సాకారం అయ్యేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలి.

## స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ పార్టీ అధ్యక్షులు ఏసుబాబు మాదిగ

**గుంటూరు : జనవరి 15 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి అభ్యున్నతికి తోడ్పాటు అందించే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల సాకారం అయ్యేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలి అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ పార్టీ అధ్యక్షులు ఏసుబాబు మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిటీ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ఏసుబాబు మాదిగ విలేకరుల సమావేశమై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇళ్ల పంపిణి అనేసి చెప్పి వారికి పైపైన చేసి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. వాస్తవంగా అర్హత ఉన్న వాళ్లకు రాలేదని అన్నారు. నేడు అనేకమంది ప్రజానీకం పొట్టకూటి కొరకు పట్టణాలకు వస్తున్నారు అని వారికీ సొంత గృహములు కూడా లేవని అన్నారు. చాలి చాలని జీతాలతో ఒకవైపు జీవితాన్ని నెట్టుకొస్తూ ఆ అద్దెలు కట్టలేక ఇబంది పడుతున్నారు అని అన్నారు. కనీసం మనిషి చనిపోయిన ఆ అద్దె ఇళ్లలో మృతదేహాన్ని ఉంచనివ్వని పరిస్థితి అని అన్నారు. అలాగని వారి ఊరిలో ఉన్న చిన్న చితక గృహాలు కూడా పట్టా భూములు కాదని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేద బలహీన వర్గాలకు ఏమి న్యాయం జరగలేదని ఈ కూటమి ప్రభుత్తంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మా బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని అర్హులయిన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల సాకారం అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సమావేశములో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ, నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షులు గుడూరు విజయ్ మాదిగ, వనౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ, వన్ టౌన్ ఉపాధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ, టూ టౌన్ ఉపాధ్యక్షులు ఇనుబర్ల సురేష్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు శివమ్మ. ఉపాధ్యక్షులు కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి కప్ విజేత ఎస్ కే ఎమ్ సి సి చెన్నై,
# సౌత్ జోన్ సీసీ చెన్నైకి ద్వితీయ స్థానం, జి సి డి ఏ గుంటూరుకి తృతీయ స్థానం

**కొరిశపాడు జనవరి 15 ( ఆంధ్రపత్రిక ) ;** బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం రావినూతల ఆర్ ఎస్ సి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 32 వ సంక్రాంతి కప్ విజేతగా ఎస్ కే యం సి సి చెన్నై వారు నిలిచారు. ద్వితీయ స్థానంలో సౌత్ జోన్ సీసీ చెన్నై, తృతీయ స్థానంలో జీడిసిసి గుంటూరు వారు నిలిచారు. ఉదయం మూడో స్థానం కొరకు జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచి గుంటూరు జి సీడీఏ ఫీల్డింగ్ ఎంచుకున్నది. మొదట బ్యాటింగ్ చేసిన ఎంఆర్సిసి చెన్నై జట్టు 14 ఓవర్లలో ఆల్ అవుటై 105 పరుగులు చేసింది. 106 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన 13 ఓవర్లలో నాలుగు వికెట్ల కోల్పోయి 108 పరుగులు చేసి మూడో స్థానం కైవసం చేసుకుంది. ఉదయం మ్యాచ్ వివరాలు ఎంఆర్సిసి చెన్నై స్కోర్ బోర్డు :- భగవత్ సింగ్ -5, విజయ్ కుమార్ 10, విక్రమ్ జంగిడ్ -0 అజి శతన్ -2 సుధను సంజీవి-5 హనీ షైనీ -30 నిరంకని శర్మ -34 విగ్నేష్-5 సంజు కుమార్ -3 శంకర్ గణేష్-9 ఉదయ్ కుమార్ -0 ఎక్స్ట్రాస్ -2 మొత్తం 14.0 ఓవర్ లో ఆల్ అవుట్ బౌలింగ్:- సెన్ను సిద్ధార్థ 3-0-12-3, మనోజ్ సాయి వేముల 4-0-26-3, సుధాకర్ 1-0-9-0, మహిప్ కుమార్ 2-0-36-0, సాయి రాహుల్2-0-18-1- సమన్విత్ 2-0-4-2 జి సి డి ఏ గుంటూరు స్కోర్ బోర్డు :- మహిప్ కుమార్ -42, మనోజ్ సాయి -2 సూర్యవంశి -12 అస్లాం బేగ్ -8 కే పి సాయి రాహుల్-28 సమన్విత్ -7 ఎక్స్ట్రాలు -9 బౌలింగ్:- శంకర్ గణేష్2-0-14-0, విగ్నేష్3-0-17-2 ఉదయ్ కుమార్ 2-0-23-0, సంజీవ కుమార్ 3-0-29-1, నిరంకన్ శర్మ 3-0-20-1 మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఎస్ కే యం సి సి చెన్నైజట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 157 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది ఓపెనర్లు రాణించిన మధ్యలో మధ్యలో వికెట్లు కోల్పోతూ ఒక దశలో 140 పరుగులు కూడా చేయడం కష్టం అని ప్రేక్షకులు భావించారు . 7వ బ్యాట్స్మెన్ గా వచ్చిన రాజలింగం 16 బంతుల్లో మూడు సిక్స్ లు మూడు ఫోర్లు సాయంతో 33 పరుగులు చేసి స్కోర్ పెంచాడు స్కోర్ బోర్డు :- లేఖజ్ రెడ్డి -26 హిమాలయ-23 హేమ చరణ్-8 కార్తికేయన్ బాబు -10 దినేష్-27, గౌరీ శంకర్ -1, దినేష్ రాజు-4 ఎళయరాజా -13, రాజలింగం -33 సూర్య-1 గణేష్-0 ఎక్స్ట్రాలు-11 బౌలింగ్:- జాబ్స్ 4-0-40-2, మహమ్మద్ తబియాన్ 2-0-19-1, శరవణ 4-0-27-2, ఎస్కే అబ్దుల్లా 2-0-26-1, భరత్ 4-0-28-0, రాకేష్ సారథి 4-0-16-3 అనంతరం బ్యాటింగ్ కి దిగిన సౌత్ జోన్ సిసి చెన్నై జట్టు ఓపెనర్ల త్వరగా అవుట్ అయిన ఫస్ట్ డౌన్ లో బ్యాటింగ్ కి వచ్చిన విగ్నేష్ అయ్యర్ 51 బంతుల్లో 55 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. మిగిలిన బ్యాట్స్మెన్ లు త్వర త్వరగా అవుట్ అయ్యి నిర్ణీత 20 ఓవర్లలో 132 పరుగులు చేసి 8 వికెట్లు కోల్పోయింది స్కోర్ బోర్డు :- అమిత్ సాత్విక్-8 జితేంద్ర కుమార్-18, విగ్నేష్ అయ్యర్( నాట్ అవుట్ )55, సంతోష్ శివ-14 విజయ్ కుమార్-9 రాకేష్-4 శరవణ-11 ఎస్కే అబ్దుల్లా -7, మహమ్మద్ త బియన్-0 భరత్-1 ఎక్స్ట్రాలు -5 బౌలింగ్:- రాజలింగం4-0-28-0, జడ్డు గణేష్ 2.2-0-14-3, ఎళయరాజా4-0-25-0, సూర్య 4-0-30-1, కార్తికేయన్ బాబు 3.4-0-20-1, గౌరీ శంకర్ 2-0-11-3 ఫైనల్ మ్యాచ్ అనంతరం బహుమతి పదానోత్సవ కార్యక్రమానికి సినీ నటులు రఘు బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 34 సంవత్సరాలుగా మా సొంత గ్రామమైన రావినూతల లో ఈ పోటీలు నిర్వహించడం ఆశించదగిన విషయమని ఆర్ ఎస్ సి ఏ కమిటీ సభ్యులను అభినందించారు. మొదటి బహుమతి పొందిన ఎస్ కే యం సి సి చెన్నై జట్టుకు భ్రమరా టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ డైరెక్టర్ శైలజ రెడ్డి 3 లక్షలు రూపాయలు నగదు కప్ అందజేశారు. ద్వితీయ స్థానం పొందిన సౌత్ జోన్ సీసీ చెన్నై జట్టుకి 2 లక్ష రూపాయల నగదు ట్రోఫీ అందజేశారు. తృతీయ స్థానం పొందిన జి సి డి ఏ జట్టుకు 1 లక్ష రూపాయలు నగదు ట్రోఫీ బహుకరించారు. బెస్ట్ బ్యాట్స్మెన్ గా సౌత్ జోన్ సిసి ప్లేయర్ జితేంద్ర ఎంపికయ్యారు. బెస్టు బౌలర్ అఫ్ ది టోర్నమెంట్ గా జడ్డు గణేష్ ఎస్ కే యం సి సి చెన్నై ప్లేయర్ ఎంపికయ్యారు. బెస్ట్ ఫీల్డర్ గా అమిత్ సాత్విక్ సౌత్ జోన్ సిసి చెన్నై ప్లేయర్ ఎంపిక అయ్యారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా మహీప్ కుమార్ జి సి డి ఎ ప్లేయర్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ సి ఏ అధ్యక్షులు కారు సాల నాగేశ్వరరావు( బాబు ) సినీ నటులు రఘు బాబు అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజరు డాక్టర్ సుబ్బారాయుడు , సుబ్బారావు తిలక్, ఆడిటర్ మురళీకృష్ణ కార్య నిర్వహణ సభ్యులు కామెంట్రీ హరీష్, స్కోరర్ సాయి వ్యవహరించారు.






## సంపత్ నగర్ అయ్యప్పస్వామి దేవస్థానములో
# ఘనంగా మకరజ్యోతి దర్శన మహోత్సవం

**గుంటూరు : జనవరి 15 (ఆంధ్రపత్రిక) ;** గత 49 సంవత్సరముల నుండి అయ్యప్ప దేవస్థానమున మకర సంక్రాంతి పర్వదినమున జరుగుచున్న మకరజ్యోతి దర్శనమును ఈ సంవత్సరం కూడా ఎంతో వైభవంగా క్రేన్ అనుబంధ క్రేన్ రిలీజియస్ ట్రస్ట్, క్రేన్ సంస్థల చైర్మన్ గ్రంధి వెంకటసత్యలక్ష్మీ కాంతారావు, వారి ధర్మపత్ని లక్ష్మీ హైమావతి దంపతులు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం సాయంత్రం గం? 5.01 ని?లకు స్వామి వారి తిరువాభరణాలను సంపత్నగర్ లోని క్రేన్ వక్కపొడి ఫ్యాక్టరి నుండి దేవాలయానికి కాంతారావు దంపతులు, కాంతారావు పెద్ద అల్లుడు మానేపల్లి దివాకర్, పెద్ద కుమార్తె హిమజ, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, భక్తులు దేవాలయానికి వేలాదిగా పాల్గొని ఆభరణాలను దేవాలయానికి చేర్చినారు. తదుపరి ఆభరణాలను స్వామి వారికి అలంకరించినారు. సాయంత్రం గం.ఎ6.36 ని?లకు దేవాలయానికి చేరిన వేలాది భక్తులతో స్వామి వారి శరణ ఘోష నడుమ క్రేన్ గ్రూపు సంస్థల చైర్మన్ గ్రంధి కాంతారావు దంపతులు మకరజ్యోతి ప్రజ్వలన చేసినారు. అదే సమయమున ఆకాశంలో స్వామి వారు నక్షత్ర దర్శనం ఇచ్చినారు. కార్యక్రమములో భక్తి భావగీత సంపన్నులు అనేక కళాకారులచే భక్తిగీతాల సంగీత విభావరి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భముగా పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులను ఉద్దేశించి జి.వి.యస్.యల్. కాంతారావు మాట్లాడుతూ గత 49 సం?లుగా గుంటూరు సంపత్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లా నలు మూలల నుండి లక్షలాది మంది అయ్యప్పస్వామి భక్తులు, దీక్షలో ఉన్న స్వాములు ఈ గుడిని ప్రతియేటా దర్శిస్తుంటారని మంగళవారం జరిగిన మకరజ్యోతి దర్శన మహోత్సవం గుంటూరు చరిత్రలో మరపురానిదని, గుంటూరు సంపత్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం ఆంధ్రప్రదేశ్లో అతి పెద్ద దేవాలయాలలో ఒకటని, ప్రతి సంవత్సరం డిసెంబరు, జనవరి మాసాలు కాకుండా ప్రతిరోజు నిత్యం అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మన చుట్టూ ఉన్న వారికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నవారి కి కొంత సహాయపడవలసిన అవసరం ఉన్నదని, అన్ని వర్గాలకు చెందినవారు ఈ అయ్యప్పస్వామి భక్తి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎప్పటిలాగానే వేలాదిగా అయ్యప్ప భక్తులు, క్రేన్ గ్రూప్ సంస్థల సిబ్బంది, టంగుటూరి మణి మరియు పురప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయప్ప భక్తులందరూ సాయంత్రం దేవస్థానము నుండి శబరిమలై బయలుదేరి వెళ్ళారు.



## అంగరంగ వైభవంగా
# సంక్రాంతి సంబరాలు
### సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక సంక్రాంతి
### - ఈవో తిమ్మనాయుడు



**అద్దంకి జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని సింగరకొండ వద్దగల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగినాయి .ఈ సందర్భంగా దేవస్థానం ఈవో తిమ్మనాయుడు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా భక్తులకు సకల సౌకర్యాలతో స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా భక్తులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గంగిరెద్దులను, హరిదాసులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎద్దుల బండి తో స్వామివారి ఊరేగింపు నిర్వహించామని తెలిపారు. నేడు కనుమ రోజున తెప్పోత్సవం జరుగుతుందని భక్తులందరూ పెద్ద ఎత్తున హాజరవుతారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో కలిసి సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల హరిశంకర్ అవధాని దేవస్థాన పూజారులు సిబ్బంది భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక

పత్రిక కోసం
9490250217, 8639287624
మీకు ఆంధ్రపత్రిక ప్రకటనల కొరకు మరియు పత్రిక కొరకు
ఈ నెంబర్లకు సంప్రదించండి

9490250217